విస్తారా విమానంలో సాంకేతికలోపం

- 20 నిమిషాలు గాల్లోనే చక్కర్లు కొట్టిన పైలట్
- మరో విమానంలో ప్రయాణికుల తరలింపు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ) : శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం సాయంత్రం టేకాఫ్ అయిన UK-880 విస్తారా విమానంలో టెక్నికల్ సమస్య తలెత్తింది. దీంతో పైలట్ 20 నిమిషాలపాటు గాల్లోనే చక్కర్లు కొట్టాడు. సాంకేతికలోపంతో అప్రమత్తమైన పైలట్ తిరిగి శంషాబాద్‌లోనే విమానాన్ని ల్యాండ్ చేశాడు. ఫ్లైట్‌లో 180 మంది ప్రయాణికులు ఉన్నారని, మెయింటనెన్స్ కారణంగానే అత్యవసర ల్యాండ్ అయినట్టు విస్తారా యాజమాన్యం ప్రకటించింది. ప్రయాణికులను వేరే ఫ్లైట్‌లో ఢిల్లీకి తరలించారు.

ఉత్కంఠ రేకెత్తించిన ఎయిర్ ఇండియా

తిరుచ్చిలో సురక్షిత ల్యాండింగ్

చెన్నై, అక్టోబర్ 11: తమిళనాడులోని తిరుచ్చిలో ఓ ఎయిర్ ఇండియా విమానం ఉత్కంఠకు గురి చేసింది. తిరుచ్చి నుంచి షార్జాకు వెళ్లేందుకు 141 మంది ప్రయాణికులతో శుక్రవారం సాయంత్రం 5.45కు బయలుదేరిన బోయింగ్ 737 విమానంలో కొద్దిసేపటికే హైడ్రాలిక్ వ్యవస్థలో సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో విమానాన్ని తిరిగి తిరుచ్చి ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ చేయాలని నిర్ణయించారు. అయితే ల్యాండింగ్ గేర్ పనిచేయకపోవచ్చునని భావించి ఇంధనం ఖాళీ కోసం విమానాన్ని రెండు గంటలపాటు గాలిలో చక్కర్లు కొట్టించారు. తర్వాత బెల్లీ ల్యాండింగ్ చేయించాలని నిర్ణయించగా ల్యాండింగ్ గేర్ పనిచేయడంతో రాత్రి 8.15 గంటలకు విమానం సురక్షితంగా తిరుచ్చి ఎయిర్‌పోర్ట్‌లోనే ల్యాండ్ అయ్యింది.

సోయా రైతుకు సర్కారు టోపీ!

- కేంద్రం కోటాలో కొనుగోలుకు మార్క్‌ఫెడ్ నిర్ణయం
- ఉత్పత్తి అంచనా 2.60 లక్షల టన్నులు..
- కొనుగోలుకు 56వేల టన్నులే అనుమతి
- మిగిలిన పంటపై చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మ్యానిఫెస్టోలో ప్రకటించిన బోనస్ కూడా బోగస్సే
- పైగా పంట కొనుగోలుకు క్యాప్ నిబంధనలు
- ప్రభుత్వ నిర్ణయంపై సోయారైతుల ఆగ్రహం

ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు వచ్చిన సోయాబీన్

హైదరాబాద్/ఆదిలాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): మార్కెట్లో సోయాబీన్ ధర భారీగా పడిపోయింది. మద్దతు ధర క్వింటాలుకు రూ. 4892 ఉండగా మార్కెట్లో కేవలం రూ. 3500 నుంచి రూ. 4వేల లోపే ధర పలుకుతున్నది. ఎన్నికల సమయంలో పంట మద్దతు ధరకు అదనంగా రూ.450 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బోనస్ సంగతి దేవుడెరుగు కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కూడా వెనకంజ వేస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కేంద్రం కోటాలోనే కొనుగోళ్లు...

సోయాబీన్ ధరలు పడిపోవడంతో పంట కొనుగోలుకు కేంద్రం అంగీకరించింది. కేంద్ర నిబంధనల ప్రకారం మొత్తం ఉత్పత్తిలో 25శాతం అనగా 56,550 టన్నుల సోయాబీన్ కొనుగోలుకు ఆదేశించింది. పంట కొనుగోలుకు మార్క్‌ఫెడ్ మొత్తం 37 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం అధికారులు 13 కేంద్రాలు ప్రారంభించి 50 టన్నుల సోయాబీన్ కొనుగోలు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 4 లక్షల ఎకరాల్లో సోయాబీన్ పంట సాగు కాగా 2.60 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. కేంద్ర ప్రభుత్వం 56వేల టన్నులు మాత్రమే కొనుగోలుకు ఆదేశించింది. అంటే మిగిలిన 2.04 లక్షల టన్నుల పంటను ఎవరు కొనుగోలు చేయాలనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. వాస్తవానికి మిగిలిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి. కానీ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు.

బోనస్ హామీ... బోగసేనా ?

ఎన్నికలకు ముందు సోయాబీన్ పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచింది. నిరుడు మద్దతు ధర రూ. 3950 ఉండగా కాంగ్రెస్ పార్టీ రూ. 4400(రూ. 450 లేదా 11 శాతం బోనస్) లకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఈ లెక్కన ప్రస్తుతం సోయాబీన్ మద్దతు ధర రూ. 4892గా ఉండగా అదనంగా రూ. 450 బోనస్ కలిపి రూ. 5342కు కొనుగోలు చేయాలి. ఒకవేళ శాతం ప్రకారం లెక్కిస్తే రూ. 5430 ధరకు కొనుగోలు చేయాలి. కానీ ప్రభుత్వం ఏ ధరకూ కొనుగోలు చేయడం లేదు. అంతేగాక అసలే ధర లేక ఇబ్బంది పడుతున్న రైతులపై ప్రభుత్వం పిడుగు వేసింది. ఎకరాకు 6.52 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ క్యాప్ నిబంధనపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి కోతలు, క్యాప్ పెట్టకుండా మొత్తం పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

రూ.22 వేలు నష్టం..

నేను ఆరెకరాల్లో సోయా సాగు చేశా. ఎకరాకు 10 క్వింటాళ్లకు పైగా వచ్చింది. ఆరెకరాల్లో 65 క్వింటాళ్ల పంట తీశా. ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు సోయాను అమ్మకానికి తీసుకొచ్చా. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరాకు ఆరున్నర క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని కొనుగోలు కేంద్రం సిబ్బంది అంటున్నారు. ఈ లెక్కన నేను 40 క్వింటాళ్ల పంటను మాత్రమే విక్రయించే అవకాశం ఉంది. మిగిలిన ఉత్పత్తులను ప్రైవేటు వ్యాపారులకు అమ్మాలి. సర్కారు నిర్ణయంతో రూ.22 వేలు నష్టపోవాల్సి వస్తున్నది.

- రాము, ఖోడద్, తలమడుగు

15 క్వింటాళ్లు మిగులుతుంది

నాలుగెకరాల్లో సోయా వేశా. 40 క్వింటాళ్ల పంటను ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు తీసుకొచ్చా. ఇక్కడ ఎకరానికి ఆరున్నర క్వింటాళ్లు మాత్ర మే కొంటామని అంటున్నారు. ఈ లెక్కన ఇంకా 15 క్వింటాళ్లు మిగులుతుంది. ప్రైవేటు వ్యాపారులకు అమ్మితే రూ.14 వేల నష్టం వస్తుంది. మార్కెటింగ్ సిబ్బంది 13 శాతం తేమ ఉన్నా పంటను తీసుకోవడం లేదు.

- తిరుమలేశ్, తంతోలి, ఆదిలాబాద్ రూరల్ మండలం

చిట్యాల వద్ద మంటల్లో దగ్ధమవుతున్న లారీ

బ్రిడ్జిని ఢీకొట్టిన లారీ.. పేలిన డీజిల్ ట్యాంకు

- మంటలు చెలరేగి దగ్ధం
- జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం

చిట్యాల, అక్టోబర్ 11 : సిమెంటు లారీ బ్రిడ్జిని ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన శుక్రవారం ఉదయం నల్లగొండ జిల్లా చిట్యాలలో 65వ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ వైపు నుంచి సిమెంటు లోడ్ లారీ హైదరాబాద్ వైపు వెళ్తున్నది. ఆ లారీ చిట్యాలలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిని దాటిన తర్వాత ఉన్న బ్రిడ్జిని ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ డీజిల్ ట్యాంకు బ్రిడ్జికి తగిలి పేలిపోవటంతో మంటలు చెలరేగి లారీ దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రోడ్డుపై లారీ దగ్ధం కావడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దాంతో పోలీసులు ట్రాఫిక్‌ను ఒకే వైపు మళ్లించి, దగ్ధమైన లారీని అడ్డు తొలగించారు. ఈ ఘటనపై ఫిర్యాదు రానందున కేసు నమోదు చేయలేదని ఎస్సై తెలిపారు.

వీఎన్ఈఎస్ లైసెన్స్ రద్దు

యాజమాన్యం సందేశాలకు స్పందించొద్దు : మహబూబ్ కాలేజ్

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): వెంకట్ నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ (వీఎన్ఈఎస్) లైసెన్సును రద్దు చేసినట్టు మహబూబ్ కాలేజ్(మల్టీ పర్పస్ హైయర్ సెకండరీ స్కూల్ సొసైటీ) శుక్రవారం ప్రకటనలో వెల్లడించింది. స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎస్‌వీఐటీ), స్వామి వివేకానంద పీజీ కాలేజ్(ఎస్‌వీపీజీ), బాల్టన్ స్కూల్ వంటి విద్యాసంస్థలు ఇప్పటివరకు వీఎన్ఈఎస్ ఆధ్వర్యంలో నడిచాయని, ప్రస్తుతం తమ నియంత్రణలోకి తీసుకున్నట్టు మహబూబ్ కాలేజ్ తెలిపింది. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించగా అనుకూలంగా తీర్పు వచ్చినట్టు పేర్కొన్నది. వీఎన్ఈఎస్ అధ్యక్షుడు డాక్టర్ కేవీకే రావు, ఆయన కుమారుడుకే శ్రీహర్ష శశాంక్, సభ్యుల జోక్యం, బెదిరింపుల కారణంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి వచ్చినట్టు మహబూబ్ కాలేజ్ తెలిపింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది వీఎన్ఈఎస్ సభ్యుల నుంచి వచ్చే సందేశాలకు స్పందించొద్దని సూచించింది.

చెరువులో పడి యువకుడి మృతి

సుల్తానాబాద్‌రూరల్, అక్టోబర్11: మండలంలోని గట్టెపల్లి గ్రామా నికి చెందిన చిలుక విజేందర్(38) మృతి చెందాడు. గ్రామస్తుల, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నీరుకుళ్ల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద విజేందర్ పశువుల కాపరిగా పని చేస్తున్నాడు. రోజు వారీగానే రెండు రోజుల క్రితం గట్టెపల్లి శివారులోకి పశువులను మేత కోసం తీసుకెళ్లాడు. ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు అతని కోసం వెతికారు. ఎక్కడా లేకపోవడం తో పశువుల యాజమానికి అడుగగా ఇంటికి పశువులు మాత్రమే వచ్చాయని చెప్పాడు. దీంతో గాలింపు ముమ్మరం చేశారు. గురువారం రాత్రి గట్టెపల్లి శివారులోని ఊరకుంట చెరువు మధ్యలో విజేందర్ మృతి చెంది ఉన్నట్లు అనుమానం రావడంతో ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చెరుకుని గజఈతగాళ్లను రప్పించి చెరువులో గాలింపు చర్యలను చేపట్టారు. అప్పటికే మృతి చెంది ఉన్నాడు. పశువులను చెరువులో నుంచి బయ టకు రప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు అందులో పడి ఉండవచ్చని, మృతుడికి ఈత రాకపోవడంతో ఈ ప్రమాదం జరగవచ్చని అనుకుం టున్నారు. కుటంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం మిస్సింగ్ కేసు కూడా నమోద్ కావడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పోలీసు సిబ్బంది సైతం అతని కోసం గాలించడం జరిగిందన్నారు. పోస్టుమార్టర్ నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ దవఖానకు మృతదేహాని తరలించారు.

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

ముత్తారం, అక్టోబర్ 11: బైక్ అదుపుతప్పడంతో ఒకరికి గాయాలైన సంఘటన మండలంలోని మైదంబండ బెయిన్ రోడ్‌పై జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాదర్ల హరీశ్ మైదంబండలోని తన బందువుల ఇంటికి వెళ్లి తిరిగి అడవిశ్రీరాంపూర్ గ్రామానికి వస్తుండగా బైక్ అదుపుతప్పి మెయిన్ రోడ్‌పై పడడంతో తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 సమాచారం ఇవ్వడం తో పెద్దపల్లి ప్రభుత్వ హస్పటల్ కు తరలించారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ గోపతి నరేశ్ పరిశీలించారు.

బస్టాండ్ లో చోరీ

రాంనగర్ అక్టోబర్11: కరీంనగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్ వెళుతున్న మహిళ బ్యాగులోంచి గుర్తు తెలియని దుండగుడు ఆరు తులాల బంగారం, రూ. 3వేలు అపహరించాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ధర్మారానికి చెందిన వేల్పుల మమత హైదరాబాద్ వెళ్లేందుకు కరీంనగర్ వరకు ఆటోలో వచ్చి బస్సులో హైదరాబాద్ వెళ్లేందుకు బస్టాండుకు చేరుకుంది. బస్సు ఎక్కిన తర్వాత బ్యాగు చూసుకోగా, ఆరు తులాల బంగారు ఆభరణాలు, నగదు కనిపించలేదు. వెంటనే బస్టాండ్ సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చి చుట్టుపక్కల వెతకగా ఆచూకీలభ్యం కాలేదు. వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

ఉజ్వల గ్యాస్ ఉత్తదేనా...?

- ఎన్నికల ముందు ఉచిత కనెక్షన్లు అంటూ హడావిడి
- 9 నెలలుగా అమలు కాని పీఎంయూవై పథకం

కోల్‌సిటీ, అక్టోబర్ 11: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన అమలుకు నోచుకోవడం లేదు. ఈ పథకం కింద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇస్తామంటూ గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, అర్హులైన మహిళలు వేలాది సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. ఆగమేఘాల మీద సమీపంలోని గ్యాస్ ఏజెన్సీలకు పరుగులు తీశారు. వ్యయ, ప్రయాసాలకోర్చి దరఖాస్తులు చేసుకున్నారు. 9 నెలలు గడుస్తున్నా... ఇప్పటికి ఒక్కరికి కూడా గ్యాస్ కనెక్షన్ ఇవ్వలేదు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం (పీఎంయూవై) పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు శుభవార్త చెప్పింది. ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని ప్రకటించింది. జిల్లాలోని ఒక్క రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోనే దాదాపు 2వేల మంది వరకు తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలు దరఖాస్తులు చేసుకొన్నారు. అంతలోనే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో గ్యాస్ కనెక్షన్లు తర్వాత వస్తాయని ప్రచారం చేశారు. దాదాపు 9 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల ఊసే ఎత్తకపోవడంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కనెక్షన్లు ఇస్తారా? లేదా అన్నది కూడా స్పష్టం చేయడం లేదు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉజ్వల పథకం ముందు పెట్టి మోసం చేసిందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను వివరణ కోరగా, ఇప్పటి వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారు. ఈ పథకం అమలుకు ఇంకెన్ని రోజులు పడుతుందో..? అసలు అమలు ఉద్దేశం ఉందో లేదో తెలియక అర్హులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు

పూజలో పాల్గొన్న మహిళలు

సుల్తానాబాద్‌రూరల్, అక్టోబర్11. టీటీడీ ఆధ్వర్యంలో శుక్రవారం సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గదేవి మండపం వద్ద సామూహిక కుంకమ పూజ కార్యక్రమాన్ని ఆలయ ఆర్చకులు కాండూరి వాసు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో మేంగాని చంద్రశేఖర్, మీస అర్జున్ రావు, వెంకటరాంరెడ్డి, హనుమాన్ యూత్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంతా సిండికేట్...

కోల్‌సిటీ, అక్టోబర్ 11: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అంతా సిండికేట్ అయ్యారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నట్టు వ్యవహరిస్తున్నారు. పండుగ పూట వినియోగదారులను ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారు. నిన్నటి దాకా బట్టల షాపుల వ్యాపారులే ఫిక్స్‌డ్ రేట్లతో దోచుకుంటున్నారంటే.. ఇప్పుడు మాంసం వ్యాపారులు సైతం ఫిక్స్‌డ్ రేట్లతో ఒక్కటయ్యారు. ఇటీవలనే పారిశ్రామిక ప్రాంతంలోని మటన్ షాపుల వ్యాపారులు ఏకమై కిలో మాంసం రేటును రూ.800 లకు ఫిక్స్ చేశారు. ఎక్కడికి వెళ్లినా రూపాయికి తక్కువ లేకుండా విక్రయించవద్దని షరతులు విధించుకున్నారు. దసరా పండుగ అంటేనే ప్రతి ఇంటా మాంసం వంటకాలు సాధారణం. ఇదే అదనుగా భావించి మటన్ వ్యాపారులంతా సిండికేట్ అయ్యారు. పోనీ, ఆ మటన్ మంచిదేనా అంటే నిర్ధారించేవారు తనిఖీలు చేయడం మరిచిపోయారు. నాణ్యత లేని మాంసం విక్రయాలతో అటు ప్రజలు కూడా అనారోగ్యాల బారిన పడుతున్నారన్న ఆరోపణలుండగా, నెలఖరులతో తమ మామూళ్లు వస్తే చాలన్నట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు.

మున్సిపల్ ముద్ర లేకుండానే విక్రయాలు...

రామగుండం నగర పాలక సంస్థ ముద్ర వేసిన మాంసం మాత్రమే విక్రయించాల్సి ఉన్నా ఇక్కడా నిబంధనలు కనిపించడం లేదు. అందుకోసం స్లాటర్ హౌస్ కూడా ఉండేది. అది కాస్త మూసివేసి అధికారులు చేతులెత్తేశారు. కానీ, నిజానికి ప్రతి రోజూ ఉదయం మటన్ వ్యాపారులు తీసుకవచ్చే మూగజీవాలకు మున్సిపల్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి అవి ఆరోగ్యంగా ఉన్నాయని నిర్ధారించిన తర్వాతనే వాటిని విక్రయాలకు అనుమతి ఇస్తారు. అలాంటి మాంసంతో ప్రజలకు ఏలాంటి సమస్య ఉండదు. కానీ, ఆ నిబంధనలను అధికారులే ఎత్తివేశారు. వ్యాపారులు ఎవరికి వారుగా మూగజీవాలను వధించి ఆ మాంసాన్ని వినియోగదారులకు అంటగడుతున్నారు. ఇదంతా చాలదన్నట్టు ఇప్పుడు అంతా సిండికేట్‌గా మారి కిలో మాంసం రూ.800లకు ఫిక్స్‌డ్ చేసి విక్రయిస్తున్నారు. నగరంలోని పెంచికలోపేటలో మాత్రం ఓ వ్యాపారి కిలో మటన్ రూ.550కే అంటూ బంపర్ ఆఫర్ పెట్టడంతో వినియోగదారులంతా అటు వైపు పరుగులు తీస్తున్నారు. అంత తక్కువ ధరకు విక్రయిస్తున్న మటన్ ఏ రకమైనదో కూడా ఎవరూ ప్రశ్నించడం లేదు. ఇంత తతంగం జరుగుతున్నా అధికారుల తనిఖీలు ఎక్కడా కనిపించడం లేదు.

ఫిక్స్‌డ్ రేట్లతో ఆర్థిక దోపిడి

నగరంలోని కొత్తగా వెలిసిన పలు షాపింగ్ మాల్స్ ఫిక్స్‌డ్ రేట్లతో వినియోగదారులను ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మూడు, నాలుగు అంతస్తుల భవనంలో వెలిసిన ఈ షాపింగ్ మాల్స్‌లో కనీస నిబంధనలు కూడా ఉండవు. వ్యాపారులు చెప్పిన ధరలే ఫైనల్ చేశారు. ఇక పండుగ పూట కావడంతో వినియోగదారులు ఫిక్స్‌డ్ రేట్లకే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. షాపింగ్స్ మాల్స్‌లో కనీస నిబంధనలు ఉన్నాయా అని కూడా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

నిత్యవసర సరుకులు కల్తీ...

ఇక కల్తీ బజార్‌గా పేరొందిన గోదావరిఖని కళ్యాణ్ నగర్‌లో ఈ దసరా పండుగ పూట సందిట్లో సడేమియాగా కల్తీ సరుకులను వినియోగదారులకు అంటగడుతున్నట్లు ఆరోపణలున్నాయి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ, తనిఖీలు లేకపోవడంతో వ్యాపారులు కల్తీ సరుకులను ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ రేట్లకే విక్రయిస్తూ వినియోగదారులను ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారు. గతంలో అధికారులు తనిఖీలు చేసి కల్తీ సరుకులు విక్రయించిన వ్యాపారులపై కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అధికారుల మామూళ్ల పుణ్యమాని కళ్యాణ్ నగర్‌లో కల్తీ సరుకులు యథేచ్ఛగా విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

THE BEST FAMILY ENTERTAINER



సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

MYTHRI రాజధాని 70 - బిల్‌సుఖ్‌నగర్ 6.30PM ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ వెంకటరమణపద్మావతి - కాచిగూడ

PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇనిఆర్బిమాల్ - మాదాపూర్ | PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | PVR పివిఆర్ - మూసారంబాగ్ | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | PVR బకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | PVR PRISM మాల్ -గచ్చిబౌలి | INOX బనాక్స్ - బంజారాహిల్స్ | INOX డి.ఎస్.ఎమ్ - మల్లీనాగూడ | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | INOX సత్యమ్‌నెక్స్ట్ మాల్ - కూడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | AMR ఎఎంఆర్ - మౌలాలి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | MOVIETIME ప్లైమాల్ - సనత్‌నగర్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి | Cinepolis CCPL- మల్కాజ్‌గిరి | Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ | Cinepolis సుధ ఎ/సి - శాలిబండ | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మిరజ్ సినిమాస్ - బిడిఎల్ | మిరజ్ సినిమాస్ - చందానగర్ | మిరజ్ సినిమాస్ - చందానగర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | లక్ష్మీధరసినిమా - మియాపూర్ | పివిఆర్ స్క్వేర్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | పివిఆర్ సూపర్ - ఎల్.బి.నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | రాధిక - కాప్రా | జెపి ఎ/సి - చందానగర్ | జెపి ఎ/సి - చందానగర్ | లక్ష్మీకళ - మూసాపేట్ | ఎం.జె.ఆర్ - నారపల్లి | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | షా కాంప్లెక్స్ - చింతల్ | అపర్ణ సినిమాస్- నల్లగండ్ల | జిపిఆర్ - కూకట్‌పల్లి

పివిఆర్ యస్2 - వరంగల్ | ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ | సిఎన్ గెలాక్సీ - ఖమ్మం | ఆర్ఆర్ శ్రీనివాస- కరీంనగర్ | స్క్వా అశోక - గోదావరిఖని | ప్రతిమా ఎ/సి - కరీంనగర్ | పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ | రుక్మిణి - సంగారెడ్డి | వెంకటేశ్వర- వనపర్తి | శ్రీనివాస-జగిత్యాల | దర్శన్-కామారెడ్డి | విష్ణురామ్-కోదాడ | విట్రోస్-మిర్యాలగూడ | పివిఆర్ వేణు-నిజామాబాద్ | ఏషియన్ ఉషాప్రసాద్ - ఎ/సి - నిజామాబాద్ | పివిఆర్ జీవన్ రెడ్డి-ఆర్మూర్ | ఎవిడి కాంప్లెక్స్ - ఎ/సి - మహబూబ్‌నగర్ | ఏషియన్ తిరుమల-సూర్యాపేట | వెంకటేశ్వర-గద్వాల్ | జెమినీ - మంచిర్యాల | మీరజ్ సినీమాస్-రాయ్‌చూర్ | MYTHRI MOVIE DISTRIBUTORS LLP

BLOCK BUSTER HIT...

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES విమల్ - బాలానగర్ 8.15AM (64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond)

MYTHRI రాజధాని 70 -బిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,9.30 రామకృష్ణ 70 -అబిడ్స్ 2.30,9.15 తాళ్కుంటి - ఇ.సి.ఐ.ఎల్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఇనిఆర్బిమాల్ - మాదాపూర్ | PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | PVR పివిఆర్ - మూసారంబాగ్ | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | PVR బకాన్ - హైటెక్ సిటీ | PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | PVR PRISM మాల్ -గచ్చిబౌలి | INOX బనాక్స్ - బంజారాహిల్స్ | INOX డి.ఎస్.ఎమ్ - మల్లీనాగూడ | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | INOX సత్యమ్‌నెక్స్ట్ మాల్ - కూడిగూడ | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | AMR ఎఎంఆర్ - మౌలాలి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | MOVIETIME ప్లైమాల్ - సనత్‌నగర్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి | Cinepolis CCPL- మల్కాజ్‌గిరి | Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ | Cinepolis సుధ ఎ/సి - శాలిబండ | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | మిరజ్ సినిమాస్ - బిడిఎల్ | మిరజ్ సినిమాస్ - చందానగర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | లక్ష్మీధరసినిమా - మియాపూర్ | పివిఆర్ స్క్వేర్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | ఎఎఎ